www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 23 ఏప్రిల్ 2025

5

తూర్పుగోదావరి



నేను బతికే ఉన్నా... రేషన్ ఇప్పించండి..!

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



నేను బతికే ఉన్నాను, నా రేషను నాకు ఇప్పించండి.. అంటూ వేడుకుంటోంది తాడిపర్రు గ్రామానికి చెందిన పీతా కృష్ణవేణి. ఈ ఏడాది జనవరి నెల వరకు తనకు పింఛను, రేషన్ సక్రమంగా అందాయన్నారు. ఫిబ్రవరి నెల నుంచి రేషన్ ఇవ్వడం లేదని తెలిపింది. గ్రామాధికారులను అడిగితే రేషన్ కార్డులో చనిపోయినట్టు చూపిస్తుందని తెలిపింది. అప్పటి నుంచి పలుమార్లు అధికారుల వద్ద మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదన్నారు. ఏప్రిల్ నెల 15న రేషన్ వస్తుందని చెప్పినా నేటికీ అందలేదన్నారు. వెంటనే రేషన్‌ను ఇవ్వాలని ఆమె కోరుతోంది. బియ్యం కూడా ఇవ్వకపోతే ఎలా బతకాలని వాపోతోంది.

కేంద్రీకృత విజ్ఞాన కేంద్రంగా నన్నయ

వ్యవస్థాపక దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - రాజానగరం

కేంద్రీకృత విజ్ఞాన కేంద్రంగా నన్నయ యూనివర్శిటీ నిలుస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 19వ వ్యవస్థాపక దినోత్సవాన్ని యూనివర్సిటీలోని ఎన్‌టిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విసి ఎస్.ప్రసన్నశ్రీ, ఆదాయం పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కెవి.స్వామి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రీకత, సమ్మిళిత క్యాంపస్ వాతావరణాన్ని నిర్మించడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. యూనివర్శిటీలో మౌలిక సదుపాయాలు వేగంగా పెరుగుతున్నాయన్నారు. విద్యార్థులు నేర్చుకోవడానికి, ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించాలనే చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. జాతీయ విద్యా విధానాన్ని అర్థవంతంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి అన్నారు. విశ్వవిద్యాలయాన్ని ఒక శక్తివంతమైన, విద్యార్థి-కేంద్రీకత విజ్ఞాన కేంద్రంగా నన్నయ వర్సిటీని మార్చుతామన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తనిఖీల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. కళాశాలల ఉత్తమ అభ్యాసాలు ప్రశంసిస్తామని, ఏవైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మోడల్ మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్శిటీగా నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఆదాయం పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు మాట్లాడుతూ యూనివర్శిటీ లక్ష్యం అకడమిక్ ఎక్సలెన్స్ సాధించడం, పరిశోధనలను ప్రోత్సహించడం సమాజంతో నిమగ్నమవ్వడం అన్నారు. "సర్వత విద్యా వర్ధతే ప్రజా" అనే నినాదాన్ని నిలబెట్టుకోవడం ద్వారా ప్రజల సుసంపన్నతకు దారితీస్తుందన్నారు. ఏడాది 2.01 బిలియన్ టన్నుల మున్సిపల్ ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. 13 మిలియన్ హెక్టార్ల అటవీ ప్రాంతం తరగి పోతుందన్నారు. మానవ కార్యకలాపాల వల్ల 1 మిలియన్ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం ప్రకృతికి అనుగుణంగా జీవించడంపై ఉద్ఘాటించడం ద్వారా ఎర్త్ డే వేడుకలను ప్రేరేపిస్తుందన్నారు. నీటి సంరక్షణ, స్థిరమైన వ్యవసాయం, పునరుత్పాదక ఇంధన ప్రయత్నాలు, కమ్యూనిటీ కార్యక్రమాలు, అలాగే పర్యావరణ అవగాహన, స్థిరత్వాన్ని ప్రోత్సహించే సాంస్కృతిక కార్యక్రమాలు భూమిని రక్షించడానికి, మనం స్థిరమైన పద్ధతులను అవలంబించాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. యూనివర్శిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థుల బీట్ బాక్సింగ్ వాయిస్ ప్లేయర్ రమేష్ తన గొంతుతో వివిధ వాయిద్య శబ్దాలను చేస్తూ చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లను అందించారు. తొలుత ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆవరణలో అతిథులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన


కార్యక్రమాని హాజరైన విసి, ముఖ్యఅతిథులు

నేడు పది ఫలితాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులనూ టెన్షన్ మొదలైంది. విజయవాడలో ప్రభుత్వ పరీక్షల విభాగం రాష్ట్ర డైరెక్టర్ ఉదయం 11 గంటలకు పదవ తరగతి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. జిల్లాల పునర్విభజన అనంతరం 2022-23 నుంచి జిల్లాల వారీగా పరీక్షల నిర్వహించి అదే విధంగా ఫలితాలను వెల్లడిస్తున్న విషయం విధితమే.. గతేడాది విడుదలైన ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఏడాది తూర్పు గోదావరి జిల్లాలో 25,723 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి 18,222 మంది, కాకినాడ జిల్లా నుంచి 25,592 మంది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అయితే ఈ ఏడాది ఈ మూడు జిల్లాలకు ఏయే స్థానాలు లభిస్తాయనే ఉత్కంఠ నెలకొంది. మార్చి 18 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించగా 13 రోజుల్లోనే ఈ ఏడాది కూడా ఫలితాలను వెల్లడిస్తున్నారు. ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు జవాబు పత్రాల మూల్యాంకనం నిర్వహించి గడువులోపే పూర్తి చేశారు. టెన్త్ ఫలితాల్లో ఎవరైనా ఫెయిల్ అయినా ఎవరికైనా తక్కువ మార్కులు వచ్చినా క్షణికావేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని విద్యావేత్తలు మేధావులు చెబుతున్నారు. ఫలితాలు ఎలా ఉన్నా కాసేపు ప్రశాంతంగా ఆలోచించుకుని ఓటమి విజయానికి తొలిమెట్టులాంటిది. పరీక్షల్లో మనం ఎందుకు తప్పాము.లోపం ఎక్కడుంది అని ఆలోచించాలని, దానిని అధిగమిస్తే త్వరలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో తప్పక ఉత్తీర్ణులు కాగలరని విద్యావంతులు చెబుతున్నారు.

భాస్కర్‌నగర్ సొసైటీ భూములపై నివేదికివ్వాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

భాస్కర్‌నగర్ సొసైటీ భూములకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో భాస్కర్‌నగర్ సొసైటీ స్థలాలపై మున్సిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్, హై లెవెల్ కమిటీ సభ్యులు ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, జిల్లా రిజిస్ట్రార్ ఆర్.సత్యనారాయణ, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఎం.జనార్ధనరెడ్డి, డిఎస్‌పి, సిటీ ప్లానర్, లిపి లిక్విడేటర్ చంద్రశేఖర్‌లతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాస్కర్ నగర్ సొసైటీ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందించాలన్నారు. స్థలాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి డాక్యుమెంట్లను కూలంకుషంగా పరిశీలించాలని ఆదేశించారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సహకారం తీసుకోవాలన్నారు. లిక్విడేటర్ చంద్రశేఖర్ వివరణ ఇస్తూ, తను 2020 నుంచి లిక్విడేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు, ఒక డాక్యుమెంట్ మాత్రమే లీగల్ ఒపీనియన్ తీసుకుని, నిజ నిర్ధారణ చేసుకుని రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లిక్విడేటర్ చేసిన వ్యక్తి కొన్ని రిజిస్ట్రేషన్స్ చేశారన్నారు. అందుకు సంబంధించి ఎటువంటి అధికారాలు లేకపోయినా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. కేటగిరీల వారీగా భాస్కర్ నగర్ సొసైటీలోని స్థలాలను గుర్తించి, తగిన రికార్డులు సిద్ధం చేసుకున్నారన్నారు. అందులో భాగంగానే వాణిజ్య విలువలు కలిగి ఉన్న కార్నర్ బిట్స్ పూర్తి స్థాయిలో సహకార శాఖ ఆధీనంలో ఉన్న స్థలాలు అన్నారు. నిబంధనలు పాటించకుండా రిజిస్ట్రేషన్ చేసిన వాటిని గుర్తించి వాటిపై సమగ్ర నివేదిక అందించాలన్నార.


భూములపై ఆరా తీస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ఎడిఎంహెచ్‌ఒ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - సీతానగరం

ములకల్లంక గ్రామంలో మంగళవారం జరిగిన విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఒ, జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్.వసుంధర సందర్శించారు. వైద్య శిబిరంలోని ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆమె ములకల్లంకలోని క్షయవ్యాధి బాధితులను కలిశారు. వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సీతానగరం పిహెచ్‌సిని సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు క్షయ రహిత గ్రామాలుగా మారేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిక్షయమిత్రలుగా మారి క్షయవ్యాధిగ్రస్తులకు అండగా నిలబడాలన్నారు. వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ఎవికె చైతన్య, డాక్టర్ యేసురాణి, డాక్టర్ సునీల్, డాక్టర్ మనోజ్, ఎంపిహెచ్ఇఒ వైఎస్ఎస్.రాయుడు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న ఎడిఎంహెచ్‌ఒ వసుంధర

పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - నిడదవోలు

పిఠాపురం నియోజకవర్గం మల్లాం గ్రామంలో దళితుల్ని సామాజిక బహిష్కరణకు గురి చేసిన పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని మల్లాం గ్రామంలో సాటి మనుషులను తక్కువ కులం అని పెత్తందారులు సాంఘిక బహిష్కరణ చేయడం సనాతన ధర్మంలో భాగమేనన్నారు. మనుషులు మధ్య సమానత్వాన్ని అంగీకరించలేనిదే సనాతన ధర్మం అన్నారు. దీన్ని మల్లాం గ్రామంలో అమలు చేశారన్నారు. ఈ ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు మల్లాంలో పర్యటించి దళితులకు అండగా నిలబడాలన్నారు. రాజీ కుదర్చడం పరిష్కారం కాదని సామాజిక బహిష్కరణకు పిలుపునిచ్చిన పెత్తందారులపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కరెంట్ షాకుతో మరణించిన యువకుని కుటుంబానికి రూ.25లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. బహిష్కరణకు గురైన కాలానికి చెందిన దళితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రాంబాబు డిమాండ్ చేశారు.

ఘనంగా ధరిత్రి దినోత్సవం

ప్రజాశక్తి- యంత్రాంగం

ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అవగాహనా సదస్సులు నిర్వహించారు. పలుచోట్ల మొక్కలు నాటారు.

రాజమహేంద్రవరంలో ఆర్ట్స్ కళాశాల బోటనీ, జియాలజీ, ఇంగ్లీష్ విభాగాలు, అటవీ శాఖ సహకారంతో పుష్కరవనంలో ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ శాఖ అధికారి రవీందర్‌దామా అధ్యక్షత వహించారు. బోటనీ విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, జియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎంఆర్.గౌతమ్, ఇంగ్లీష్ అధ్యాపకులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్, అటవీ శాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామా మాట్లాడుతూ అన్నిటికీ మనం భూమిపైనే ఆధారపడి ఉన్నామన్నారు. అలాంటి భూమి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, వృక్షాల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ వంటి చిన్న చర్యలే భవిష్యత్తును కాపాడతాయన్నారు .కాశ్మీర్, కేరళ, విజయవాడ, తమిళనాడులో ఇటీవల సంభవించిన వరదలు, ల్యాండ్‌స్లైడ్లు మానవుల నిర్లక్ష్యం వల్లే జరిగాయన్నారు డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మానవుల చర్యల వల్ల భూమిలో మార్పులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ స్థితి కంట్రోల్ చేయకపోతే, భవిష్యత్తులో తాగునీటికోసం యుద్ధాలు జరిగే పరిస్థితి వస్తుందన్నారు. డాక్టర్ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పంచభూతాలను దేవతలుగా భావించి పరిరక్షించేవారన్నారు. ప్రకృతిని వంచిస్తే, డైనోసార్లు నసించినట్లే మానవ జాతి కూడా అంతరిస్తుందన్నారు. డాకర్టర్ నూజిళ్ళ శ్రీనివాస్ "ధరిత్రీ దినోత్సవం" కోసం ప్రత్యేకంగా రచించిన గీతాన్ని ఆలపించారు. దావీదురాజు, అటవీశాఖ అధికారి, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు కలిసి పుష్కరవనంలో మొక్కలు నాటారు.

గోకవరం మండలం ఎకో క్లబ్స్ మిషన్ లైఫ్‌లో భాగంగా రంపఎర్రంపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. భూమి ఆవశ్యకతన, దాని రక్షణకు తీసుకోవాల్సిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ప్రతీ చెట్టుకు డిజిటల్ క్యూ ఆర్ కోడ్‌ను విద్యార్థులతో తయారు చేయించామని హెచ్‌ఎం ప్రమిలారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ శ్రీను, గ్రీన్ టీచర్ ఆంజనేయులు, నారాయణ, ప్రసాద్, రాంబాబు, భూషణం, కుమారి, సరళకుమారి, హెప్సిబా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


ధరిత్రి దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, అటవీ సిబ్బంది

తాళ్లపూడి మండలం రాగోలపల్లి ఎంపిపి పాఠశాలలో హెచ్‌ఎం దున్న దుర్గారావు ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే పర్యావరణం కాలుష్యం కాకుండా పచ్చదనంగా ఉండాలంటే అది భూ రక్షణతోనే సాధ్యమన్నారు. ధరిత్రి దినోత్సవం ఆవశ్యకతను వివరించారు. చిన్నతనం నుంచి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ఆలోచనలు సరి చేసుకుంటూ భూమిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కుమారి, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు అభినందన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

డ్రాయింగ్ పోటీల్లో సత్యవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు వివిధ పతకాలను సాధించారని డ్రాయింగ్ టీచర్ బి.పోతురాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హెచ్‌ఎం బి.సూర్యకాంతం ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో అయన మాట్లాడారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన అఖిల భారత యువజన, బాలల చిత్రకళ పోటీలో పాఠశాల విద్యార్థులు జి.రవీంద్రమంగస్వామి, కె.భవ్యశ్రీ, ఆర్.అమృత బంగారు పతకాలు, వై.ఆశ్లేషలక్ష్మి, పి.ప్రశాంతలక్ష్మి, బి.అక్షత, జె.సాత్విక్, కె.విజయసాయిలక్ష్మి వెండి పతకాలు సాధించారన్నారు. మిగిలిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందుకున్నారని తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు 'టివిసి' సాయం

ప్రజాశక్తి-కడియం

కష్టకాలంలో ఉన్న వారికి చేయూతనివ్వడమే తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. మండలంలోని బుర్రిలంకలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన పంతాల కొండారత్నం, మండెల త్రివేణి కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. ట్రస్ట్ తరపున రూ.10వేల ఆర్థిక సాయం, ఒక బస్తా బియ్యం అందించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, సమాజ సేవకులు ముందుకొచ్చి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాడాల సతీష్, గెడ్డం శివ, బోడపాటి సత్తిబాబు, తిరుమలశెట్టి శ్రీను, కొత్తపల్లి శివాజీ, దాసరి శ్రీను, గాధ రామకష్ణ, తానింకి యేసు, తూపాటి వరాలు, ఆకుల బాబ్జి, నరమామిడి బాలరాజు, దండుబోయిన దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహిళల అభివద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమని బెంగళూరు చెందిన డిజైనర్ పెయింటెడ్ ప్రింట్స్ అధినేత సెబిన్ జేమ్స్ అన్నారు. మంగళవారం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన కుట్టు శిక్షణ 77వ బ్యాచ్ ముగింపు ఉత్సవంలో సెబిన్ జేమ్స్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 27 మందికి సిబిన్ జేమ్స్ చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందించారు. అనంతరం జేమ్స్ మాట్లాడారు. చేతివృత్తుల ద్వారా ఆర్థిక శక్తిగా మారొచ్చన్నారు. తమ సంస్థ ద్వారా అనేక మంది టైలరింగ్, మగ్గం నిపుణులకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మహిళల స్వయంసంవృద్ధి కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషిని అందరూ అభినందించాలన్నారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ 27ఏళ్లుగా 18,127 మంది మహిళలకు ఉచితంగా వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చామన్నారు. 78వ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయని ఆసక్తి గల మహిళలు లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర సేవా సంస్థలో స్వయంగా సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన ప్రముఖ డిజైనర్ బాల త్రిపురసుందరి, శిక్షణా కేంద్రం టీచర్ దివ్య, భవాని, లత, దుర్గాభవాని, బషీరా, సత్య, పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ

ప్రజాశక్తి-కడియం

పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసేన నాయకులు ఆదిమూలం సాయిబాబా సేవలు ఆదర్శనీయమని కడియం ఎంఇఒ మణికుమార్ అన్నారు. మండలంలోని వీరవరం గ్రామంలోని నెం-1 ప్రాథమిక పాఠశాలకు సాయిబాబా ఆయన తండ్రి ఆదిమూలం శ్రీరాములు జ్ఞాపకార్థం రూ.16 వేల విలువైన సౌండ్ సిస్టంను మంగళవారం బహూకరించారు. భవిష్యత్తో కూడా పాఠశాలలో వసతులు సమాకుర్చడానికి తన వంతు సహకారం అందిస్తానని సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుజాత మాట్లాడుతూ విద్యార్థులతో సభలు, సమావేశాలు నిర్వహించడానికి సౌండ్ సిస్టం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పాఠశాల అవసరం తెలుసుకుని సౌండ్ సిస్టం అందించిన సాయిబాబాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ సాకా అనిత, జనసైనికులు పాల్గొన్నారు..

కార్టూ'నిజం'



ఆర్థిక లోటు భర్తీ కోసం త్వరలో ధరల పెంపు?

మద్యం ప్రియం

విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - సీతానగరం

ములకల్లంకలో విపత్తు నిర్వహణపై మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, మండల ప్రత్యేక అధికారి, కెఆర్‌సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రకృతి వైపరీత్యాలు విషయంలో ముందస్తుగా రెవెన్యూ, పోలీస్, ఫైర్, మెడికల్, పంచాయతీ, మహిళా శిశు సంక్షేమ, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, జంతు పశుసంవర్ధక శాఖ, ఫిషరీస్, ట్రాన్స్‌పోర్ట్, విమానయాన విభాగం తదితర శాఖలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. వరదలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలు, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. జిల్లా విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రిల్‌లో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక మరియు వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ విపత్తులు ఎప్పుడు వస్తాయో చెప్పలేమన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటం, విపత్తు నిర్వహణపై సరైన అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్‌లు ప్రజల్లో భయాన్ని పోగొట్టి, విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధత చేస్తాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ.శ్రీనివాసరావు, డిఎస్‌పి పివిఆర్‌కె.కుమార్, ఇతర సమన్వయ శాఖల అధికారులు, ములకల్లంక గ్రామస్తులు పాల్గొన్నారు.


మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న సిబ్బంది

29 నుంచి జెవివి వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరం కంబాల చెరువు టౌన్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్టు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రవిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనొచ్చన్నారు. పిల్లల్లో జ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కాలిగ్రఫీ, సైన్స్ ప్రయోగాలు చేయడం, శాస్త్రవేత్తలు స్వాతంత్ర్యోద్యమ నాయకులు, సంఘసంస్కర్తలు వారి గురించి తెలుసుకోవడం, మాట్లాడడం, ఏకపాత్రాభినయం, ఆనంద గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు కథలు చెప్పడం, చెప్పించడం, చదివించడం, ఓరుగామి, పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. జెవివి నాయకులు కె.భీమయ్య, ఎం.మల్లికార్జునరావు, వై.ఫైడియ్య, చెక్క. తాతారావు, కె.కృష్ణసాయి, బివిఎల్ఎన్.ఆనందబాబు, జి.తాతారావు, సిహెచ్ శ్రీరాములు తదితరులు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తిగల గలవారు టౌన్ మున్సిపల్ హైస్కూల్లో లేదా, 9949135822 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి రిజిస్టర్ చేయాలన్నారు.

నీరందించిన అధికారులకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కడియం

ఈ ఏడాది దాళ్వాకు సంవృద్ధిగా నీరందించడానికి ప్రభుత్వం, సాగునీటి శాఖాధికారులు విశేషంగా కృషి చేశారని కడియం నీటి సంఘం అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు అన్నారు. మంగళవారం ధవళేశ్వరం ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.గోపీనాథ్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కడియం ఆవ, మండలంలో ఇతర గ్రామాలకు దాళ్వా పంటకు నీటి ఎద్దడి లేకుండా నీరు అందించారని చిక్కాల అన్నారు. అలాగే కడియం లాకులు, క్వారీ కాల్వ, కరకాల్వ చెక్ డాం తలుపులు పాడయ్యాయని లీకులుతో విలువైన జలాలు వథా అవుతున్నాయని, అలాగే రానున్న వర్షాకాలంలో వీటివల్ల పంట ముంపు ఏర్పడుతుందని తక్షణం రిపేర్లు చేయించాలని చిక్కాల ఎస్ఇని కోరారు. దీనిపై ఎస్ఇ మాట్లాడుతూ ఇప్పటికే ఇఇ వి.రామకృష్ణ, డిఇఇ కె.ఆనంద్‌కుమార్ తదితర అధికారుల బృందం దెబ్బతిన్న గేట్లను పరిశీలించిందన్నారు. తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఇని కలిసిన వారిలో కడియం రైతు నాయకులు, గారపాటి తాతబ్బాయి తదితరులు ఉన్నారు.


ఎస్ఇని సత్కరిస్తున్న రైతులు

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కోమలి సతీష్ అనే వ్యక్తి నాటు సారా విక్రయిస్తుండగా మంగళవారం ఎక్సైజ్ సిఐ కె. కాత్యాయని తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడులో సతీష్ ను అదుపులో తీసుకుని అతని వద్ద నుంచి 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిని రాజోలు కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్‌విధించినట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.


దగ్ధమవుతున్న లారీ

క్వారీ లారీ దగ్ధం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామ సమీపంలో మంగళవారం హైపవర్ విద్యుత్ వైర్లు తగిలి క్వారీ లారీ దగ్ధమయింది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం..పంట పొలాల్లోకి పుంత రోడ్డు నిర్మాణ నిమిత్తం మట్టిని ఆన్‌లోడ్ చేసే క్రమంలో లారీకి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాగడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని పసికట్టిన డ్రైవర్, క్లీనర్ దిగి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. ఈ ప్రమాదంలో లారీ పూర్తిగా దగ్ధమైంది.

పుష్కర ఘాట్ వద్ద శిశువు మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి పుష్కర ఘాట్ వద్ద శిశువు మృతదేహం పడి ఉంది. రేవులో ప్రజలు నడిచే దారి పక్కన గొయ్యిలో గుడ్డ చుట్టి ఉన్న ఈ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం ఇచ్చారు. కొవ్వూరు రూరల్ సిఐ విజయబాబు, తాళ్లపూడి ఎఎస్ఐ చక్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ముద్దె ఆ ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. సిఐ ఆదేశాల మేరకు శవపరీక్ష కోసం శిశువు మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానిక ఆసుపత్రుల్లో పోలీసులు విచారణ చేపట్టారు. రెండు రోజుల క్రితం గోపాలపురం మండలం ప్రగడపల్లికి చెందిన మహిళ పురుడు పోసుకోవడానికి వచ్చిందని డాక్టర్ అశోక్ పోలీసులకు తెలిపారు. కడుపులోనే బిడ్డ చనిపోయిందని, ఆపరేషన్ చేసి బిడ్డను తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఆ బిడ్డను తామే ఖననం చేసుకుంటామని తల్లిదండ్రులు తీసుకువెళ్లిపోయారని డాక్టర్ తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిని ముక్కామల గ్రామానికి చెందిన కమాడి ధర్మారావు(40) మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు ధర్మారావు తాపీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల తెలిసిన అబ్బాయితో తన కుమార్తెకు పెళ్లి సంబంధం కుదిర్చాడు. ఈ విషయంలో భార్యతో వివాదం నెలకొంది. దీంతో మన స్థాపానికి గురై ఈ నెల 20న పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని తణుకు పిహెచ్‌సికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 21న మృతి చెందాడు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పామాయిల్ తోట దగ్ధం

ప్రజాశక్తి - గోపాలపురం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో పామాయిల్ తోట దగ్ధమైంది. అందులో వేసిన అంతర పంటలు పూరిగా కాలిబూడిదవ్వడంతో సుమారు రూ.లక్షల వరకూ ఆస్తినష్టం సంభవించింది. బాధిత రైతు పోతుల రాజేష్‌రెడ్డి, ఫైర్ అధికారి అబ్రహాం తెలిపిన వివరాల మేరకు గోపాలపురం శివారులో రాజేష్ రెడ్డికి చెందిన 2.5 ఎకరాల్లో పామాయిల్ తోట వేశాడు. అందులో అంతర పంటలుగా అరటి, వక్క తోటలు వేశాడు. ఆ తోటలకు నీరు అందించేందుకు డ్రిప్పు ఏర్పాటు చేశాడు. మధ్యాహ్న ప్రాంతంలో పామాయిల్ తోటలో నుంచి వెళ్లిన విద్యుత్ వైర్లు కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి మంటల చెలరేగాయి. వెంటనే జంగారెడ్డిగూడెం ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఫైర్ వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. అప్పటికే పామాయిల్, అరటి, వక్కపొడి, డ్రిప్పు పైపులు కాలిపోయినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందేలాపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రెండు కోడిపుంజులు, రూ.67,320 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఆదాయాన్ని అందించే ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతూ దృష్టి సారించాలని వేగేశ్వరపురం సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ మంగళవారం వేగేశ్వరపురంలో ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చు తగు తుందన్నారు. మెరుగైన ఉత్పత్తులు వస్తాయన్నారు. తద్వారా అధికాదాయం సమూరుతుందన్నారు. అన్ని విధాలా అనుకూలమైన ప్రకృతి సాగుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో సర్పంచ్ తో పాటు సచివాలయ సిబ్బంది, ప్రకతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరపాలక సంస్థ శానిటేషను సిబ్బంది, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. మంగళశారం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి డివిజనులో ప్రతి రోజూ దోమల మందు స్ప్రేయింగ్ చేయాలన్నారు. నగరాన్ని చెత్త రహితంగా మార్చాలన్నారు. ఇంకా కొన్ని చోట్ల చెత్తను రోడ్లపై వేస్తున్నారన్నారు. అటువంటి ప్రాంతాలను గుర్తించి అక్కడ చెత్త వేయకుండా గ్రీన్ స్పాట్ లుగా మార్చాలన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీరు నిలువకుండా డ్రెయినేజీల పూడికతీతను నిర్వహించాలన్నారు. తోపుడు బండి, షాపుల వద్ద తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎ.వినూత్న, శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కడియం


కడియం మండలం వీరవరం గ్రామ ఎంపిపిఎస్ నెంబర్-1 పాఠశాలలో విద్యా సంవత్సర వార్షిక వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 'ప్రకృతిని రక్షించండి' అంటూ చేసిన నాటకం అందరినీ ఆకట్టుకుంది. అలాగే చిన్నవయసులో మొబైల్ అలవాటు వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను విద్యార్థులు స్కిట్ రూపంలో చూపించి అందరినీ అబ్బురపరిచారు. విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి, స్వీయ నిధులు వెచ్చించి కార్యక్రమాన్ని నడిపించిన ఐదవ తరగతి ఉపాధ్యాయిని సాకా అనితను గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా ఉపాధ్యాయిని అనిత సమాకూర్చిన గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లు, సర్టిఫికెట్లు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు ఆదిమూలం సాయిబాబా, దొంతంశెట్టి వీరభద్రయ్య, విద్యా కమిటీ చైర్మన్ ప్రసాద్, స్థానిక జడ్పీ హైస్కూల్ హెచ్ఎం విశ్వనాథం, సచివాలయ సిబ్బంది సత్యనారాయణ, వీరబాబు, పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు, భద్రరావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..


విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు

ఎన్నికలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - అమలాపురం

రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి ఎన్నికకు సంబంధించి పూర్తి అవగాహనతో జిల్లా యంత్రాంగానికి సహకరించి, ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయ బద్ధంగా పారదర్శకంగా జరిగేలా తోడ్పాటును అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి కోరారు. మంగళవారం స్థానిక డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నెల వారి సమావేశం డి ఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పరిగణించే ఎన్నికలను ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు స్వయం ప్రతిపత్తి గల కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఎన్నికల కమిషన్ తీసుకొస్తున్న పలు సంస్కరణలు నిబంధనలను రాజకీయ పార్టీలకు తెలియజేసేందుకు ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని తమ దృష్టికి తెస్తే సరిచేయడానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈనెల ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకుల కు ఓటు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. గతంలో కొత్తగా ఓటు హక్కు పొందాలంటే జనవరి 1వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన వారికి అవకాశం ఉండేదనీ ఎన్నికల సంఘం ఆ నిబంధనను సడలించి జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో ఒకటో తేదీ నాటికి అర్హత కలిగిన యువత ఓటు నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే లా రాజకీయ పార్టీలు, సహకారం అందించాలని మీ-సేవా కేంద్రాలతోపాటు వినియోగదారుల సేవా కేంద్రాల్లో, చరవాణిల్లో ఓటు హక్కు నమోదు చేసుకొనవచ్చున్నారు. ఒక ఫొటో, ఆధార్ కార్డు, కుటుంబ పెద్ద ఓటరు కార్డు నెంబర్ సిద్ధంగా ఉంచుకుని నమోదు చేయాలి. మొదట రాష్ట్రం, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం ఎంచుకోవాలనీ ఆనంతరం వ్యక్తిగత వివరాలు నిర్దేశిత అంశం వద్ద తప్పుల్లేకుండా నమోదు చేయాలన్నారు. చివరగా ఇచ్చిన వివరాలన్నీ వాస్తవమేనని డిక్లరేషన్ ఇచ్చి సబ్మిట్ చేస్తే బి ఎల్ ఓ స్థాయిలో విచారణ చేసి ఓటరు కార్డును జారీ చేస్తారనీ ఆన్లైన్లో నమోదు చేసుకోలేకపోతే సంబంధిత వార్డులో బూత్ లెవల్ అధికారి (బీఎల్)లను సంప్రదించి మ్యానువల్ గా సైతం నమోదు చేసుకోవచ్చునన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ నమోదులో సమస్యలు సందేహాలు ఉంటే తమ దష్టికి తెచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు బహుజన సమాజ్ పార్టీ తరపున భవాని, డిటి. శివరాజ్, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

వెలి కారకులపై కేసు నమోదు చేయాలి

కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో . దళితుల వెలివేతకు కారణమైన వారిపై కేసు నమోదుచేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 16న మల్లం గ్రామంలో అగ్రవర్ణానికి చెందిన వారి ఇంటి దగ్గర కరెంటు పని చేస్తూ విద్యుత్‌ఘాతానికి గురై పల్లపు సురేష్ అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. పల్లపు సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మల్లం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు ధర్నా కూడా చేశారు. అయితే తాము చేయని తప్పుకి నష్టపరిహారం ఎందుకు చెల్లించాలంటూ అగ్రవర్ణాల పెద్దలు సమావేశమయ్యారు. దళితులను దూరం పెట్టాలని నిర్ణయించారు. వారికి ఏ విధమైన వస్తువులను విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు తీర్మానించాయి. ఆదేశాలు పాటించని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరించారు. దీంతో దళితులకు ఏ విధమైన వస్తువులను, తినుబండారాలను అమ్మకుండా షాపులు యజమానులు అమానుషంగా ప్రవర్తించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన దళిత ప్రజాసంఘాల నాయకులు మంగళవారం మల్లం గ్రామంలో పర్యటించారు. వెలివేతకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోకుండా దళితుల ఆత్మ గౌరవం భంగం కలిగే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. వెలివేతకు కారణం అయిన అగ్రవర్ణ వ్యక్తులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు ఎందుకు నమోదు చేయలేదన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం లో జరిగిన ఘటన కు బాధ్యత వహిస్తూ తక్షణమే డిప్యూటీ సిఎం పదవి కి రాజీనామా చేయాలని విసి కె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ డిమాండ్ చేశారు. చనిపోయిన పల్లపు సురేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి, విసికె అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి మెండి డేవిడ్ అంబేద్కర్, బిఎస్‌పి నాయకులు పెయ్యాల ప్రతాప్, పిడిఎస్‌యు నాయకులు సాపే రమేష్ పాల్గొన్నారు.


మృతుడు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కెవిపిఎస్ ,ప్రజాసంఘాల నాయకులు

రహదారి ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆర్‌అండ్‌బి రహదారిగా ఉన్న మండలంలోని చొప్పెల్ల ప్రధాన రహదారి ఆక్రమణలు తొలగింపుకు చర్యలు చేపట్టినట్లు ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లిడి వెంకటరెడ్డితో కలిసి జెసిబి సాయంతో జరుగుతున్న ఆక్రమణల తొలగింపులను ఆయన పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రధాన రహదారులను ఆక్రమించడం నేరమ న్నారు. రోడ్డు పక్కన నివాసాలు ఉండే వారు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఇల్లు నిర్మాణాలు చేసుకోవాలన్నారు. నిబం ధనలు ఎవ్వరూ అతిక్రమించవద్దని, అలా పాల్పడే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చ రించారు. గ్రామ ప్రధాన వీధులు విశాలంగా ఉంటే ట్రాఫిక్ అంతరా యాలు వంటి పలు ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలో పరిశుభ్రతను పాటిద్దాం...

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చెత్తాచెదారాలను ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా పడవేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి కోరారు. విలసవిల్లి పంచాయతీ పరిధిలోని సుమారు 950 కుటుంబాలు గ్రామ పంచాయతీకి పన్ను చెల్లిస్తున్నారు. ఆ కుటుంబాలకు మంగళవారం సర్పంచ్ ఊర్మిళదేవి ఒక్కో కుటుంబానికి తడి పొడి వేసేందుకు రెండేసి ప్లాస్టిక్ టబ్‌లను అందజేశారు. ఇంటిలోని తడి పొడి చెత్తలను వేరువేరుగా వేసుకునేందుకు టబ్‌లను వినియోగించుకోవాలని సర్పంచ్ ఊర్మిళదేవి సూచించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, మెండి శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బిసి ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

రాజోలు : మండల బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అప్పారి దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గుబ్బల మురళీ కష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కారాడి వెంకటనరసింహారాజ ఎన్నిక పరిశీలకులుగా వ్యవహారించారు. రాజోలు మండల బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా బిళ్ళ రాచయ్య, అధ్యక్షులుగా దొంగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రేవు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుబ్బల సత్యనారాయణ, టి.శ్రీనివాస చక్రవర్తి, ఆర్థిక కార్యదర్శిగా దొమ్మేటి శ్రీనివాస్, గౌరవ సలహా దారులుగా బి.బహస్పతి, ఎం.నరసింహారావు, ఎన్..పుల్లయ్య, ఎ.దుర్గాప్రసాద్, జిల్లా కౌన్సెలర్‌గా, కట్టా జగన్మోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో పితాని వెంకటేశ్వరరావు ఎ.రవికుమార్, కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలో ఇటీవల కాలంలో బైకుల చోరీలు ఎక్కువవయాయని, కావున సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ కె.నరేంద్ర అన్నారు. ద్విచక్ర వాహనాలు చోరీకి గురికాకుండా యాంటీ తెఫ్ట్ సెక్యూరిటీ లాక్‌ను వేసుకోవాలన్నారు. బైకులను రోడ్డు, నిర్మానుష్య ప్రదేశాల్లో విడిచిపెట్టరాదన్నారు. ద్విచక్ర వాహనాలకు వీలైతే జిపిఎస్‌ను అమర్చుకోవాలన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. వివిధ దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలన్నారు. ఎవరైన ఇంటిని విడిచి బయటకు వెళ్తే ఆ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలన్నారు.

76 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు మండలం ధర్మవరంలో ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ధర్మవరం లోని కమ్యూనిటీ హాల్లో ఈ శిబిరాన్ని నిర్వహించారు.¬ 11 మందికి ఆపరేషన్లు చేయాలని గుర్తించి వీరిని నిడదవోలు ఆసుపత్రి తీసుకువెళ్లారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు.



ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ పార్డ్ ఇండియా ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని మంగళవారం ఎంపిడిఒ ఎస్.వేణుగోపాలరెడ్డి ప్రారంభించారు. అనంతరం పార్డ్ ఆధ్వర్యంలోని ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు మహిళలకు స్థానిక బ్యాంకు అఫ్ బరోడా మేనేజర్ సురేంద్ర కుమార్‌తో కలిసి ధ్రువపత్రాలను అందజేశారు. తదుపరి అయన మాట్లాడుతూ మహిళాభ్యుదయం కోసం శ్రమిస్తున్న పార్డ్ ఇండియా సేవలు అభినందనీయమన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని జీవితంలో స్వయం సంవృద్ధి సాధించాలన్నారు. విద్యార్థులు ఉచిత కంప్యూటర్ సెంటర్ సేవలను వినియోగించుకుకోవాలనాన్నరు. బ్యాంక్ మేనేజర్ సురేంద్ర మహిళల కోసం బ్యాంకు అందిస్తున్న సేవలను వివరించారు..పార్డ్ ఇండియా అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు దేవరాజు అచ్యుతరావు, ధూళిపూడి రవీంద్ర, సోమశెట్టి వెంకటరావు, శీమకుర్తి కృష్ణప్రసాద్, బాబూరావు, సత్యనారాయణ,హేమ కుమార్, ట్రైనర్ దుర్గాభవాని, తదితర మహిళలు,సిబ్బంది పాల్గొన్నారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లపూడి

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై స్పెషల్ ఆఫీసర్, ట్రైనీ, మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు మంగళవారం సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. గజ్జరం సచివాలయంలో నిర్వహించిన ఈ అవగాహనా సమావేశంలో ఆయన మాట్లాడారు. తుపాను, వరదలు, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వ సూచనలు, ఆదేశాలు పాటించాలన్నారు. విపత్తుల ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అధ్యక్షత వహించిన సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం తీసుకునే జాగ్రత్తలకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మణి, సచివాలయ, ఐకెపి సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. మండలంలోని వేగేశ్వరపురం సచివాలయంలో జరిగిన విపత్తు నివారణ అంశం అవగాహన కార్యక్రమంలో విపత్తు ప్రత్యేక అధికారి, ఎంఇఒ బాలమణి అవగాహన కల్పించగా గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, సచివాలయ కార్యదర్శి నాగాంజనేయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలంలో బుధవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 11 కెవి పోలవరం కెనాల్ ఫీడర్‌పై మరమ్మతు పనులు నేపథ్యంలో పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం, పెద్దకొండేపూడి, అచియ్యపాలెం, చీపురుపల్లి, నేలకోట గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందన్నారు. ఈ అసౌకర్యాన్ని వినియోగదారులు గమనించి, డిపార్ట్‌మెంట్‌కు సహకరించాలని ఇఇ దాట్ల శ్రీధర్‌వర్మ కోరారు.



ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభల నిర్వహణ

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ముత్యాలవారిపాలెం, పెరవలిలో మంగళవారం ప్రకృతి వ్యవసాయపై అవగాహన కల్పించడం కోసం గ్రామసభలను నిర్వహించారు. 30 రకాల నవధాన్య విత్తనాలు రైతులకు అందజేసి వాటి ఆవశ్యకతను వివరించారు. తొలకరి వర్షానికి ముందు 30 రకాల నవ ధాన్యాలను వరి పంట కోసిన అనంతరం చల్లాలన్నారు. దీని వల్ల నేల సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. నేలలో ఉన్న సూక్ష్మజీవులను రక్షించొచ్చని జిల్లా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సాక రామకృష్ణ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వెంకటకృష్ణారావు, వెంకటపతిలను ఘనంగా సన్మానించారు. అరటి, కొబ్బరి, నిమ్మ, కూరగాయలను ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తే మెరుగైన దిగుబడి పొందొచ్చని సూర్యనారాయణ తెలిపారు. ఆరోగ్యకరమైన ఉత్పత్తులను ఉత్పత్తి చేసి అధికాదాయం పొందొచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రోషిని జ్యోతి, వెంకట కష్ణ ,భవాని, వెంకటరమణ, ప్రశాంతి రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.